# బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చే వరకు పోరాటం ఆగదు

## హుస్నాబాద్‌లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్ష



హుస్నాబాద్,జనత న్యూస్:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలని, ఆ సవరణను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బీసీ జేఏసీ పిలుపు మేరకు గురువారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చేయాల్సినంత చేసి కేంద్రానికి బిల్లు పంపిందని, ఇకపై పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందని తెలిపారు. బీసీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందా, లేక బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందా అనేది కేంద్రం తీరు తేలుస్తుందన్నారు. అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్లపై ఒత్తిడి తెచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ బిల్లును ఆమోదించి, రిజర్వేషన్లను రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు. బీసీ జేఏసీ పిలుపునిచ్చిన ఆందోళనకు బీసీ సమాజం, ఇతర సామాజిక కులాలు విస్తృతంగా స్పందించి ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ దీక్షలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, బీఎస్పీ పార్టీలు, జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గం, మాలమహానాడు, జనజాగృతి కళాసమితి, వివిధ బీసీ కుల సంఘాలు పాల్గొన్నాయి. దీక్షకు బీసీ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షత వహించారు. దీక్షలో సిద్ధిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అన్వర్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్, ఓయూ జేఏసీ నాయకులు గంపల శ్రీనివాస్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య, మాజీ కౌన్సిలర్ చిత్తారి పద్మ, నాయిని రజిత, కోడూరి శ్రీదేవి, పెరుమాండ్ల నర్సాగౌడ్, గట్టు రాములు, కోడం ప్రభాకర్, మార్క అనిల్ గౌడ్, లుపెరుక భాగ్యరెడ్డి, వల్లపు రాజు, పున్న సది, భూక్య సరోజన, బూర వెంకన్న, ముక్కెర సంపత్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, అలువోజు రవీందర్, వడ్డేపల్లి వెంకటరమణ, కోమటి సత్యనారాయణ, వెన్న రాజు, నోముల బాలయ్య, పచ్చిమట్ల శ్రీకాంత్, బొల్లి శ్రీనివాస్, కేశవేణి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలయ్య, పొన్నం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కోర్టు ఎదుట న్యాయవాదుల ధర్నా

## న్యాయమూర్తి పై దాడి ఘటనపై నిరసన



హుస్నాబాద్, జనత న్యూస్: నిర్మల్ కోర్టు సీనియర్ న్యాయవాది అనిల్ కుమార్ పై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట న్యాయవాదులు ధర్నా చేపట్టారు. చట్టాన్ని రక్షించవలసిన పోలీసులే చట్టాన్ని చేతిలోకి తీసుకొని న్యాయవాదిపై దాడి చేయడం దారుణమని న్యాయవాదులు అన్నారు. రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి





## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

## హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్

హుస్నాబాద్,జనత న్యూస్: పట్టణంలోని వాణిజ్య వర్తక వ్యాపారులు దుకాణ సముదాయాల ముందు వాహనాలు నిలపనీయకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని హుస్నాబాద్ సిఐ కొంద్ర శ్రీనివాస్ వ్యాపారస్తులకు సూచించారు. గురువారం రోజున హుస్నాబాద్ పట్టణం లేని వ్యాపారులతో ట్రాఫిక్ అంతరాయం పై మాట్లాడారు. వాహనదారులు ఇష్టానుసారంగా దుకాణాల ముందు నిలపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో పాటు ఇతరులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు సేఫ్ అండ్ సేఫ్టీ కోసం ప్రతి దుకాణం ముందు రెండు సీసీ కెమెరాలు దుకాణం ముందు రోడ్డు కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. అంబేద్కర్ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్న దృష్ట్యా ఆర్టీసీ బస్సుల నిలిపివేతపై ఆర్టీసీ డిఎం తో మాట్లాడారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బస్సులను ఆపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బంది, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజీఎంలో 30 కోట్లు కుంభకోణం

## విజిలెన్స్ అధికారుల దాడులు... విస్తృత తనిఖీలు.




జనగామ : వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో దాదాపు 30 కోట్ల రూపాయల కుంభకోణం జరిగినట్లు చెబుతున్నారు. గురువారం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు జరిపి విస్తృత తనిఖీలు నిర్వహించారు. విశ్వసినీయ సమాచారం మేరకు జరిపిన ఈ దాడులలో కోట్ల రూపాయలలో ఆరోగ్య శ్రీ నిధుల దుర్వినియోగం జరిగినట్లు అధికారులు కనుగొన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని సూపరింటెండెంట్ ఛాంబర్ లో రికార్డులను ఇతర ఫైళ్లను విజిలెన్స్ డిఎస్పీ నారాయణ రెడ్డి తో పాటు అధికారుల బృందం క్షుణ్ణంగా పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహించారు. 2021 - 2024 సంవత్సరాల మధ్య దాదాపు అక్షరాల 30 కోట్ల రూపాయల మేరకు భారీ కుంభకోణం జరిగినట్లు విజిలెన్స్ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు తెలిసింది. అనధికారింగా సమాచారం ఇస్తున్నప్పటికీ అధికారికంగా విజిలెన్స్ అధికారులు పూర్తి వివరాలు ప్రకటించాల్సి ఉంది.

# యాదగిరిగుట్టలో ఎస్వోటీకి చిక్కిన నకిలీ డాక్టర్

## డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా హాస్పిటల్ నడుపుతున్న కొంతం సుదర్శన్ రెడ్డి అరెస్ట్





యాదగిరిగుట్ట : యాదగిరిగుట్టలో డాక్టర్ ముసుగులో హాస్పిటల్ నడుపుతున్న ఓ నకిలీ డాక్టర్ ను ఎస్వోటీ పోలీసులు గురువారం పట్టుకున్నారు. యాదగిరిగుట్ట సీఐ భాస్కర్, ఎస్వోటీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్టలోని శ్రీరాంనగర్ కు చెందిన కొంతం సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తి ఎలాంటి డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా ఆర్ఎంపీ అని చెప్పుకుంటూ.. గత కొంతకాలంగా గాంధీనగర్ లో 'శ్రీసాయి హాస్పిటల్' పేరుతో ఇల్లీగల్ గా ఆస్పత్రి రన్ చేస్తున్నాడు. దీంతో కొందరు స్థానికులు ఎస్వోటీ పోలీసులకు సమాచారం చేరవేయగా.. గురువారం గాంధీనగర్ లోని శ్రీసాయి హాస్పిటల్, శ్రీరాంనగర్ లోని సుదర్శన్ రెడ్డి ఇంట్లో ఏకకాలంలో ఎస్వోటీ పోలీసులు దాడులు చేశారు. ఈ సోదాల్లో ఎలాంటి డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా హాస్పిటల్ నడిపిస్తున్నట్లు, ఆర్ఎంపీగా చలామణి అవుతూ ట్రీట్‌మెంట్ చేస్తున్నట్లు ఆధారాలు లభించాయి. దీంతో హాస్పిటల్ నిర్వాహకుడు కొంతం సుదర్శన్ రెడ్డిని ఎస్వోటీ పోలీసులు అదుపులోకి తీసుకుని స్థానిక యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఎస్వోటీ పోలీసులు ఇచ్చిన ఆధారాలతో నిందితుడు కొంతం సుదర్శన్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భాస్కర్ తెలిపారు.

**ఎంబీబీఎస్ సర్టిఫికెట్ వేరొకరిది.. అల్లోపతి సర్టిఫికెట్.. అన్ని రకాల వైద్యం**

ఎస్వోటీ పోలీసులు సోదాల్లో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. శ్రీసాయి హాస్పిటల్ పేరుతో ఆస్పత్రి నడుపుతున్న కొంతం సుదర్శన్ రెడ్డి.. పేరుకు అల్లోపతి వైద్యం సర్టిఫికెట్, ఎంబీబీఎస్ సర్టిఫికెట్ మరొకరిది. కానీ అన్ని రకాల వైద్యం చేస్తున్నట్లు ఆధారాలు లభించాయి. కేవలం అల్లోపతి వైద్యం చేయాల్సి ఉండగా.. వేరొకరి ఎంబీబీఎస్ సర్టిఫికెట్ ను అడ్డుగా పెట్టుకుని అన్ని రకాల ట్రీట్‌మెంట్ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు సోదాల్లో ఎస్వోటీ పోలీసులకు ఆధారాలు దొరికాయి. తాను చేస్తున్నది తప్పేనని ఎస్వోటీకి పట్టుబడ్డ నిందితుడు కొంతం సుదర్శన్ రెడ్డి అంగీకరించినట్లు తెలిసింది. గతంలో డీఎంహెచ్ఓ కూడా నిందితుడు సుదర్శన్ రెడ్డిని హెచ్చరించినా.. అవేమీ పట్టించుకోకుండా యథేచ్ఛగా హాస్పిటల్ నిర్వహిస్తున్నాడని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐతో కలిసి పోటీ

## - ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో సీపీఐతో కలిసి పోటీ చేయనున్నట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రకటించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, అమరజీవి గోద యాదగిరి 26వ వర్ధంతి సందర్భంగా.. గురువారం యాదగిరిగుట్టలోని గుండ్లపల్లిలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యోద్యమం, సాయుధ రైతాంగ పోరాటంలో గోద యాదగిరి చూపిన తెగువ వెలకట్టలేనిదని కొనియాడారు. ఎన్నో పోరాటాలు చేసి యాదగిరిగుట్టలో నివాసాలు లేని నిరుపేదలకు ఇండ్లను ఇప్పించిన గోద యాదగిరి ఆశయ సాధనకు కృషి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. పాతగుట్టకు వెళ్లే మార్గంలో అనేకమంది నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేపించిన 'గోద యాదగిరి' పేరును పాతగుట్ట రోడ్డుకు నామకరణం చేస్తామని వెల్లడించారు. గోద యాదగిరి స్ఫూర్తితో త్వరలో జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో సీపీఐ పార్టీతో కలిసి పని చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, సీపీఐ బలపర్చే అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల శ్రేణులు పని చేస్తూ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్, బండి జంగమ్మ, కొల్లూరు రాజయ్య, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# తుర్కపల్లి తహశీలార్ దేశ్యానాయక్ ట్రాన్స్‌ఫర్

## తుర్కపల్లి తహశీల్దార్ గా జలజ కుమారి బాధ్యతల స్వీకరణ

యాదగిరిగుట్ట : యాదాద్రి జిల్లా తుర్కపల్లి తహశీల్దార్ దేశ్యానాయక్ గురువారం ట్రాన్స్‌ఫర్ అయ్యారు. ఆయన ప్లేస్ లో జలజ కుమారి నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. తుర్కపల్లి తహశీల్దార్ గా విధులు నిర్వర్తించిన దేశ్యానాయక్ కలెక్టరేట్ కు బదిలీ కాగా.. కలెక్టర్ ఆఫీసులో సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తించిన జలజ కుమారి తుర్కపల్లి తహశీల్దార్ గా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. గురువారం సాయంత్రం తుర్కపల్లి తహశీల్దార్ గా ఆమె బాధ్యతలు చేపట్టారు.

